# పూజ్యాయ! రాఘవేంద్రాయ! భవ్యదివ్య విద్యా సామ్రాజ్యాయ!
# కలియుగ కల్పవృక్ష కామధేను ప్రదాయ! శ్రీరాఘవేంద్రాయ నమః

కలియుగ కామధేను కల్పవృక్ష సదృశులు శ్రీరాఘవేంద్ర గురుతీర్థ సార్వభౌములు శ్రీమన్మూలరామో విజయతే- శ్రీరాఘవేంద్రాయ నమౌ నమోనమః అంటూ శ్రీరాఘవేంద్ర గురుసార్వభౌముల 343 ఆరాధనోత్సవముల సందర్భమున మనౌ పూర్వక వందన సహస్రములను తెలియచేస్తున్నాను.

గురు రాఘవేంద్ర సార్వభౌముని బృందావన మందిరాలు (ఆలయాలు) అన్ని పట్టణ నగరాల్లోనూ నిర్మిస్తూనే ఉన్నారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కూడా రాఘవేంద్ర బృందావనములు సందర్శించాను.

**పూజ్యా రాఘవేంద్రాయా సత్యధర్మరతాయచ**
**భజతాం కల్పవృక్షాయ నమతాం కామధేనవే!**

-అని ప్రార్థించిననూ 'రాఘవేంద్రా' అని ఆర్తితో పిలిచిననూ ఆయన వెంటనే ఆదుకుంటారు. ఒకసారి మా కుటుంబ సభ్యులతో మంత్రాలయం ప్రయాణమై, బొంబాయి మెయిల్‌లో ప్రయాణిస్తున్నాం. సూర్యోదయం కావస్తున్న సమయం. ఒక్కసారి ఠక్కున శబ్దం. ఓ భయంకరమైన కుదుపూ. వెంటనే మా కంపార్టుమెంటులో ఉన్న పెద్దాయనా- మేమూ రాఘవేంద్రాయని అరిచారం. మా కంపార్టుమెంటు ఆగిపోయింది. ప్రక్కవాళ్ళు రైలుకు ప్రమాదం జరిగిందన్నారు. రైలు యింజను మొదటి కంపార్టుమెంటుతో వెళ్ళిపోయింది. మా ముందునున్న రెండు కంపార్టుమెంట్లు పట్టాలు తప్పి క్రిందకు ఒరిగిపోయాయి. మా మరదలు ఆ కంపార్టుమెంటులోనే ఉంది. ఏంవీ కాలేదు. రాఘవేంద్రుడే మా అందర్నీ కాపాడాడు. ఆర్తితో అరవడం ఆ గురుసార్వభౌమునికి వినపబడింది. లేనిచో మా కంపార్టుమెంటూ పల్టీలుకొట్టేది. మూడు కంపార్టుమెంటులవారమూ రక్షింపబడ్డాం. ఇలా మంత్రాలయ రాఘవేంద్రతీర్థుల మహిమలెన్నిటినో చెప్పగలను.

రాఘవేంద్ర తీర్థులు సజీవంగా ఉండగానే బృందావనంలో ప్రవేశించి చుట్టూ సమాధిని నిర్మించమన్నారు. సమాధి నుండే తమ భక్తుల కోర్కెలను ఈతి బాధలను నివృత్తి చేస్తామని వాగ్దానం చేసారు. అనేకమంది నవాబులకు ఆయన దివ్యమహిమలను చూపారు. ఎందరో నవాబులు రాఘవేంద్రునికి మాన్యాలు యిచ్చారు. 2014 ఆగస్టులో సాప్త రాత్రి ఆరాధనోత్సవాలు జరుగుతాయి. దేశం నలుమూలల్నుంచీ భక్తజనం తండోపతండాలుగా వస్తారు. తుంగభద్రనదిలో స్నానాలు చేసిన రాఘవేంద్ర బృందావనాన్ని సందర్శిస్తారు. ఏడు రాత్రములూ జరిగే రథోత్సవాలను సాంస్కృతికి కార్యక్రమాలను దర్శిస్తారు. భక్తులకు రాఘవేంద్ర మఠ యాజమాన్యం, వసతినీ, ఉచిత భోజనాన్నీ ఏర్పాటు చేస్తుంది.

ఆరాధనోత్సవాల్లో రాఘవేంద్రబృందావనం దర్శించి రాఘవేంద్రతీర్థుల అనుగ్రహం పొందవలెనని హితవు చేస్తున్నాం.






**ఆది మధ్యముల్లేని జగద్గురువు పరంధాముడు**
**శ్రీకృష్ణుడే పరమ గురువు.**
**లోకాచారమును బట్టి ఆయనొక**
**గురువుకు శిష్యుడైనాడు.**
**వైదిక క్రమంగా చెప్పడం, ధర్మం కాబట్టి -**
**తొలి గురువు దక్షిణామూర్తి. తదుపరి**
**దత్తాత్రేయులు- పిదప వ్యాసమహర్షి.**

✧ ద్వాపర కలియుగములందు వ్యాసమహర్షినే పరమ గురువుగా చెప్పారు శంకరభగవత్పాదుల్నించీ ఇప్పటివరకూ మునులు, ఋషులు, అవధూతలు పీఠాధిపతులున్నారు.

✧ వేదోద్ధరణం చేసి, అష్టాదశ పురాణములను, మహాభారత, భాగవతగ్రంథముల వంటి సమస్త పురాణముల కూర్చి యిచ్చిన వ్యాసుణ్ణి గురుపూజ చేయడం ఆచారమయింది. గురుసాక్షాత్పర బ్రహ్మ తస్మై శ్రీ గురువేనమః' అనడంతో మన నమస్కారం గురువులందరికీ వర్తిస్తుంది.

## గురు రాఘవేంద్రుని 343 ఆరాధనోత్సవం



## ప్రస్తుత పీఠాధిపతులు
## శ్రీ సుబుధేంద్ర తీర్థ శ్రీపాదులవారు



శ్రీమంత్రాలయం శ్రీరాఘవేంద్రస్వామి మఠం శ్రీశ్రీ సుబుధేంద్ర తీర్థ శ్రీపాదులవారు ప్రస్తుత పీఠాధీశులు. బహుభాషల్లో ప్రావీణ్యం కల పండితోత్తములు. తెలుగు, కన్నడ, సంస్కృత భాషల్లో శతాధిక గ్రంథములు రచించారు. యుక్త వయసులోనే మంత్రాలయం శ్రీ రాఘవేంద్రపీఠం అలంకరించారు. శ్రీ సుబుధేంద్ర తీర్థులవాణి అతి సూక్ష్మ పదాలతో గంభీర భావాన్ని ప్రకటిస్తుంది. ఇటీవల వారు శ్రీ గురుసార్వభౌమ ఆషాఢ (జూలై) సంచిక కిచ్చిన అనుగ్రహవాణిలో - మానవుని జీవితంలో సుఖదుఃఖాగమనములను సహజమనీ- జీవనంలో సుఖానంతరం దుఃఖం, దుఃఖానంతర సుఖము ఒకదాని వెంట ఒకటి చక్రమువలె వస్తూంటాయి. యోగ్యుడైనవాడు తనకు కలిగే సుఖదుఃఖములపై దృష్టిని ఉంచకుండా తాను సాధించవలసిన కార్యముపై దృష్టిలో ఉంచుకొన్నందున అతనికి శాశ్వత సుఖము లభించడమే గాకుండా, పరమాత్ముని అనుగ్రహం కలుగుతుందనెడి సందేశమిచ్చారు. ఇందెన్ని ఉపనిషత్తుల సారమున్నదో బుధజనులు గ్రహించాలి.

ఇంతటి బహుభాషా కోవిదుడు, జ్ఞాని, మంత్రాలయ రాఘవేంద్ర మఠపీఠాధిపతిగా రావడం భక్తజనుల అదృష్టం.